# ఉపాధి కోసం ఎదురుచూపులు

**నార్పల–నవభూమి :** వలస కూలీల నివారణ కోసం దేశంలోనే మొట్టమొదటి సారిగా నార్పల మండలం బండ్లపల్లిలో ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించారు. అయితే అధికారులు ఉపాధి పనులు కల్పించకపోవడంతో, పనుల కోసం కూలీలు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఈ మండలంలోనే నెలకొంది. నార్పల మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకానికి సంబంధించి 12వేల జాబ్‌కార్డులు ఉన్నాయి. వర్షపు నీటి నిల్వ కోసం రాతి కట్టడం, వంకల్లో పూడిక తీత పనులు, కొండ దిగువ, ఎగువన ట్రెంచ ఏర్పాటు తదితర ఉపాధి ద్వారా చేపట్టాల్సిన ఎన్నో పనులు ఉన్నా యి. నెల రోజులుగా అధికారులు ఫాం పాండ్ల పనులు మాత్రమే నిర్వహిస్తున్నారు. దీంతో మండల వ్యాప్తంగా రెండు వేల మందికి మించి ఉపాధి కూలీలకు పనులకు వెళ్లడంలేదు. ఉపాధి ద్వారా చేపట్టాల్సిన అన్ని పనులు ఏర్పాటు చేస్తే దాదాపు ఆరు వేల మందికి పైగా పనులకు వెళ్లేవారు. ఇదిలాఉండగా ప్రస్తుతం ఎండాకాలం అయినందున ఫాం పాండ్ల పనులు చేయాలంటే, మట్టి ఎంత తవ్వినా రావడంలేదని కూలీలు వాపోతున్నారు. చేతులు బొబ్బలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. నార్పల మేజరు పంచాయతీ పరిస్థితికి వస్తే... పనులకు వెళ్లాల్సిన దాదాపు వేయి మంది కూలీలు ఉన్నారు. 70 మంది మాత్రమే ఫాంపాండ్ల తవ్వకాలకు వెళ్తున్నారని అధికారులు తెలిపారు. అన్ని



పనులు ఏర్పాటు చేయాలని, పనులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా పట్టించుకోవడంలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో గ్రాడ్యేషన్‌డే వేడుకలు



**విశాఖపట్నం – ఆగస్టు 31 నవభూమి :–** విశాఖపట్నంలోని సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూల్ 2024–25 విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా గ్రాడ్యేషన్ డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం చిన్నారి గ్రాడ్యేట్లకు , వారి గర్వంతో నిండిన తల్లిదండ్రులకు, గురువులకు చిరస్మరణీయంగా నిలిచింది. ప్రీ–ప్రైమరీ విభాగానికి చెందిన కిండర్‌గార్టెన్ విద్యార్థులు నృత్యం, సంగీత ప్రదర్శనలతో తమ ప్రతిభను ఆవిష్కరించారు. వీరి ఆత్మవిశ్వాసం మరియు ప్రతిభను చూసి ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి జి. భారతి, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.ఎస్. శెట్టి, సమన్వయకర్తలు ఎం. శ్రీనివాస రావు, సుమ ప్రియా, అశ్విని హాజరై చిన్నారులకు గ్రాడ్యేషన్ సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో తల్లి తండ్రుల తరుపున సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతి రావు మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం నిర్వహించిన గ్రాడ్యేషన్ కార్యక్రమం విద్యార్థులలో ఆలోచనా శక్తిని పెంపొందించి చదువుల్లో ముందడుగు వేయడానికి దోహదపడుతుందన్నారు. సర్టిఫికేషన్ అందుకున్న చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమం, విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో మరియు వారిని ప్రోత్సహించడంలో స్కూల్ అంకితభావాన్ని మరోసారి రుజువు చేసింది. ఈ కార్యక్రమం లో చిరంజీవులు వేదుల కార్తికేయ, జితేంద్ర, కలిదా,అశ్రీమాలు తమ యాంకరింగ్ తో తల్లిదండ్రులను, ఆహూతులను అలరించారు.

## శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి దేవస్థానం ఉత్సవాల వాల్ పోస్టర్ల విడుదల

### సంప్రదాయబద్ధంగా రాటవేసి ఉత్సవాలు పనులు ప్రారంభించిన కార్యనిర్వాహక అధికారి నల్లూరి సతీష్ కుమార్

### 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి ఉత్సవాలు



**దెందులూరు మార్చి 31 నవభూమి :**రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం రాట్నాలకుంట గ్రామంలోని వేచి ఉన్న శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి తిరునాళ్లను ఏప్రిల్ 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని శ్రీ రాట్నాలమ్మ దేవస్థానం కార్యనిర్వాహక అధికారి నల్లూరి సతీష్ కుమార్ తెలిపారు. ఈ ఉత్సవాలను గౌరవ దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ప్రారంభిస్తారని కార్య నిర్వాహక అధికారి నల్లూరి సతీష్ కుమార్ తెలిపారు. ప్రతి రోజు పలు సాంస్కృతి కార్యక్రమాలు ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణలు నిర్వహించడం జరుగుతుందని వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. ఉగాది సందర్భంగా శ్రీ రాట్నాలమ్మ తిరునాళ్ల ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా జరగాలని సంప్రదాయపద్ధంగా వేద పండితులు శ్రీ రత్నాలమ్మ దేవస్థాన ప్రధాన అర్చకులు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రదాయంగా పనులను ప్రారంభించేందుకు రాటాను వేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మన భీమడోలులులో ప్రత్యేక ఆఫర్లతో శ్రీ వెంకటేశ్వర హెూమ్ నీడ్స్

### నాణ్యతతో అందుబాటు ధరలో వెంకటేశ్వర హెూమ్ నీడ్స్

### శ్రీ వెంకటేశ్వర హెూమ్ నీడ్స్ అధినేత చెన్ను వినోద్ కుమార్



**దెందులూరు మార్చి 31 నవభూమి :**అన్ని రకాల ప్రజలకు పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా గృహాలు అందంగా ఉంచుకునేందుకు రకరకాల గృహపకరణాలు అవసరమైన అన్ని రకాలు మెగా బంపర్ ఆఫర్స్ తో భీమడోలు మరియు పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటు ధరల్లో కొవ్వూరు రోడ్ లోని గ్రానైట్ పక్కన నూతనంగా చెన్ను వినోద్ కుమార్ నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వెంకటేశ్వర హెూమ్ నీడ్స్ ను ప్రారంభించారు. నూతన రకరకాల డిజైన్లతో మంచం పరుపు ,దిండ్లు ,ఏసీలు, వాషింగ్ మెషిన్లు ,ఇన్ వాటర్, లో డైనింగ్ టేబుల్ ఎల్ఈడి టీవీ, ఐరన్ బీరువాలు, సింగిల్ సోఫాలు, దివాన్ పరుపు, డైనింగ్ టేబుల్ తో పాటు అన్ని రకాల హెూమ్ నీడ్స్ అందుబాటులో నాణ్యమైన అతి తక్కువ ధరకే అందించడం జరుగుతుందని శ్రీ వెంకటేశ్వర హెూమ్ నీడ్స్ అధినేత చెన్ను వినోద్ కుమార్ శ్రీమతి లక్ష్మి దంపతులు. నిర్వాహకులు వినుకుల ప్రసాద్ తెలిపారు. శివారు గ్రామాల వారందరూ ఈ ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ వెంకటేశ్వర హెూమ్ నీడ్స్ వారు కోరారు.

### పావులూరి దశరథరామయ్య ఇంటి నుండి

# 108 కలశాలతో ముత్తైదువుల గ్రామోత్సవం

◆ శ్రీ పాటమ్మ పేరంటాలమ్మ తల్లికి బోనాలు సమర్పించిన దేవస్థానం చైర్మన్ యలమర్తి శ్రీనివాస్ హేమలత, పావులూరి దశరథ రామయ్య అనుష దంపతులు ◆ యలమర్తి వారి ఆడపడుచు శ్రీ పాటిమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు

◆ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవస్థానం చైర్మన్ యలమర్తి శ్రీనివాస్ హేమలత దంపతులు. కమిటీ సభ్యులు






**దెందులూరు మార్చి 31 నవభూమి :**నియోజకవర్గం లోనే అత్యంత ప్రసిద్ధి చెందిన సంతాన లక్ష్మిగా పేరుపొందిన పెరుగు గూడెం గ్రామ దేవత యలమర్తి వారి ఆడపడుచు గ్రామ దేవత శ్రీ పాటిమ్మ పేరంటాలమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పెరుగుగూడెం. చల్ల చింతలపూడి తిమ్మనగూడెం గ్రామాల మధ్య వెలసిన గ్రామ దేవత యలమర్తి వారి ఆడపడుచు శ్రీ పాటిమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను అంగరంగ వైభవంగా కనుల పండుగగా ఉత్సవాలు జరుగుతున్నాయి. చల్ల చింతలపూడి గ్రామ లో వేంచేసియున్న శ్రీ పాటిమ్మ పేరంటాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్. పెరుగుగూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు శ్రీమతి హేమలత దంపతులు . పావులూరి దశరథ రామయ్య అనూష దంపతులు. పర్వతనేని ప్రభాకర్ గంగా వరలక్ష్మీ దంపతులు కమిటీ సభ్యులతో కలిసి పెరుగు గూడెం గ్రామం పావులూరి దశరథ రామయ్య నివాసం నుండి 108 మంది ముత్తయిదవులు కలశాలతో పాటిమ్మ తల్లి ఆలయ వద్దకు గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామ దేవత పుట్టిన గ్రామమైన యలమర్తి వారి ఆడపడుచు కావడంతో పెరుగు గూడెం గ్రామం నుండి 108 మంది ముత్తయిదువులతో కలశాలను శిరస్సుపై ధరించి బ్యాండు సన్నాయిలతో మంగళ వాయిద్యాలతోగ్రామోత్సవంవం చేస్తూ భారీ ఊరేగింపుగా శ్రీ పాటిమ్మ తల్లి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.. మూడవ తేదీన శ్రీ పాటమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం ఆవరణలో నిప్పుల గుండం ఏర్పాటు చేసి అగ్నిగుండం నిర్వహించడం జరుగుతుందని నాలుగో తేదీన వేలాది మంది భక్తులకు శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆల ఆవరణలో అన్నదానం నిర్వహించడం జరుగుతుందని శ్రీ పాటిమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ యలమర్తి శ్రీనివాసరావు శ్రీమతి హేమలత దంపతులు తెలిపారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని శ్రీ పాటిమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ దంపతులు యలమర్తి హేమ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ తాటిమ్మ తల్లి దేవస్థానం డైరెక్టర్లు యలమర్తి మోహన మురళీకృష్ణ, యలమర్తి రాంబాబు, యలవర్తి బొరయ్య, పర్వతనేని ప్రభాకర్, పావులూరి దశదరామయ్య, ముమ్మడి మోహనరావు, యలమర్తి రాముడు, తోపాటు పలువురు అమ్మవారి దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ ఆవరణలో భారీ అన్నదానం నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీడీపీతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యం

◆ అర్బన్ టీడీపీ నాయకులు ◆ అనంతలో ఘనంగా రంజాన్ పండుగ.. శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి

◆ ఈద్గాలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు ◆ ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**అనంతపురం మార్చి 31 నవభూమి :**తెలుగుదేశం పార్టీతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. నగరంలో సోమవారం రోజు రంజాన్ పండుగల జరిగింది. ముస్లిం సోదరీ సోదరీమణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలోని డ్రైవర్స్ కాలనీలోని ఈద్గాతో పాటు పలు చోట్ల ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనల్లో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ గంగారం, యువ నాయకుడు సుందర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దిన్ తో పాటు ఇతర అర్బన్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలుకరిస్తూ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పర్వదినం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాసం చేస్తూ.. దైవ ప్రార్థనల్లో పాల్గొన్నారని వారిపై అల్లా దయ, కృప ఉండాలని ఆకాంక్షించారు. అర్బన్ నియోజవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముస్లిం, మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక..వారి కోసం గతంలో ఎప్పుడూ లేని విధంగా బడ్జెట్ కేటాయించారన్నారు. త్వరలోనే వారు ఆశించిన విధంగా అన్ని పథకాలు అమలవుతాయన్నారు. ఈ టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, కార్పొరేటర్ జనబలం బాబా, టిడిపి జిల్లా




అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుద్దీన్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, రాయలసీమ వలి సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ముస్తాక్, జోగి రాజేంద్ర, మైనార్టీ నాయకులు ఇషాక్, మణికంఠ బాబు, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, నూర్ మహమ్మద్, చెక్క నాగేంద్ర, టిడిపి నాయకులు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సైనికుల రాష్ట్ర స్థాయి నూతన కమిటీ

# ప్రమాణ స్వీకార మహెూత్సవం





**బాపట్ల – నవభూమి :** ఆంధ్ర ప్రదేశ్ మాజీ సైనికుల చరిత్రలో మొట్ట మొదటి సారి ఎన్నికల ద్వారా ఏర్పడిన రాష్ట్ర స్థాయి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవం విజయవాడలోని స్వాతంత్ర్య సమరయోధుల బిల్డింగ్ నందు రాష్ట్ర అడహక్ కమిటీ కన్వీనర్ కె గోవిందరావు సూచనల మేరకు గౌరవాధ్యక్షులు అన్నే రామారావు గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు ల సమక్షంలో మాజీ సైనికుల రాష్ట్ర స్థాయి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవం నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి మొదటి రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ సైనిక సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బాపట్ల, వైస్ ప్రెసిడెంట్ గా అనంతపురాని కి చెందిన పట్నం విశ్వేశ్వర రావు ప్రధాన కార్యదర్శి గా డాక్టర్ సూరెడ్డి శివకుమార్ రాజమండ్రి, జాయింట్ సెక్రటరీ గా ఇల్లా మన్మథ రావు శ్రీకాకుళం ట్రెజరర్ గా కే ఉమామహేశ్వర రావు విజయవాడ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికుల సమస్యలపై పోరాడటానికి మాజీ సైనికుల కు అందవలసిన సంక్షేమాన్ని అందేవిధంగా సరైన చర్యలు తీసుకోవటానికి నూతన రాష్ట్ర కమిటీ సిద్ధంగా ఉంటుందన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. రాష్ట్ర స్థాయిలో ఎన్నికల ద్వారా పటిష్టమైన కమిటీ ఏర్పాటు కోసం అనుభవజ్ఞులు, మేధావులు సీనియర్ మాజీ సైనికులు పడ్డ శ్రమను వృధాగా పోనీయమని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో స్థానికంగా ఉన్న అన్ని అసోసియేషన్ లను బలోపేతం చేసుకుంటూ అటు ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు ఇటు మాజీ సైనికుల కు వారధిగా కూడా పని చేస్తూ ప్రతి విషయంలోనూ మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు అడహక్ కమిటీ కన్వీనర్ గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించిన కె గోవిందరావు సహా సీనియర్ సభ్యులు అందరికీ అధ్యక్షులు తాండ్ర ఆధ్వర్యంలో ధన్యవాదాల తీర్మానం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను అందించారు. కార్పొరేషన్ ఏర్పాటు కు అంగీకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి వర్యులు లోకేష్ బాబు లకు నూతన కమిటీ ధన్యవాదాలు తెలిపారు. మాజీ సైనికుల సంక్షేమం కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో మమేకమై పని చేయుటకు సిద్ధంగా ఉంటాము అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు.

# మాడుగులలో ఘనంగా రంజాన్ వేడుకలు

**మాడుగుల మార్చి 31 నవ భూమి :**మాడుగుల: మండల కేంద్రం మాడుగుల లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్ ఆధ్వర్యం లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరిని ఒకరు హత్తుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ముస్లిం సోదరులు అధిక సంఖ్య లో రంజాన్ వేడుకల్లో పాల్గొని వారి భక్తి భావాలను




చాటుకొని ఆనందంగా గడిపారు.

## చల్ల చింతలపూడిలోని గంగానమ్మ తల్లి నాలుగోవ వార్షికోత్సవ వేడుకలు



**దెందులూరు మార్చి 31 నవభూమి :**చల్ల చింతలపూడి గ్రామంలోని ఊర చెరువు గట్టుపై ఉన్న గ్రామ దేవత శ్రీ గంగానమ్మ తల్లి నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా అమ్మవారి గ్రామోత్సవాన్ని నిర్వాహకులు వేమన మాణిక్యాలరావు శ్రీమతి గంగాభవాని దంపతులు. కమ్మ చిట్టియ్య శ్రీమతి భవాని. వేమన నాగరాజుగౌడ్ రాజేశ్వరి దంపతులు. వేమన శివ కొండ గౌడ్ ఉషారాణి దంపతులు. బైగాని రాజేష్ పణీ కుమార్ దంపతులు గంగానమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి 4 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు 108 కలశాలతో అమ్మవారి బంగారు విగ్రహంతో గ్రామోత్సవం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 98 మందికి ఉచిత కంటి కళ్ళజోళ్ళు ఏర్పాటు



**ఉప్పలగుప్తం ( నవభూమి)** ఉప్పలగుప్తం మండలంసరిపల్లి పంచాయతీ కార్యాలయం నందు జె. యస్. డి రాజు చారిటబుల్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిర ను ప్రారంబిచ్చిన సర్పంచ్ గెడ్డం స్వరూప సురేష్ బాబు, ఏర్పాటుచేసిన ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతం వెళ్లకుండా దగ్గరలోని ఈ ఉచిత కంటి ఏర్పాటు చేయడం జరిగింది తెలియజేయడమైనది .ఈ కార్యక్రమం లో ఆర్. తేజస్విని ఆప్ తో మెట్రిస్ట్ , జె.యస్ డి రాజు, పి. వెంకటేష్, సిహెచ్ చిట్టిబాబు, యస్ ఈశ్వరరావు పాల్గొన్నారు, ఈ శిబిరం లో 98మంది పరీక్ష చేయించుకొన్నారు. కొంతమంది కి ఉచితంగా కళ్ళజోడ్లు పంపిన చెయ్యటం జరిగింది.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ

### మసీదుల్లో ప్రార్థనలు



**ఆత్మకూరు నవభూమి :**ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రంజాన్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ముస్లింలకు ఎంత పవిత్రమైన ముఖ్యమైన పండుగలో ఒకటైన రంజాన్ పండుగ సందర్భంగా గత నెల రోజులుగా ఉపవాస దీక్షలు కొనసాగించారు . సోమవారం పండుగ దినం సందర్భంగా పెద్ద ఎత్తున మసీదు అన్న నమాజు చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు అన్నదానం చేశారు.

## ఈద్ నమాజ్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

### వేలాదిమంది ముస్లిం సోదరులకు కూల్ డ్రింక్స్ ఏర్పాటు చేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం మార్చి 31 నవభూమి :**పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని అనంతపురం అశోక్ నగర్, డ్రైవర్స్ కాలనీలోని ఈద్గా మైదానంలో నిర్వహించిన ఈద్ నమాజ్ ప్రార్థనల్లో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. భక్తి, శ్రద్ధ, ఉపవాస దీక్షలతో రంజాన్ మాసాన్ని పూర్తి చేసుకున్న ముస్లిం సోదర సోదరీమణులంతా అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పవిత్ర రంజాన్ పండుగ మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి, కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ ప్రత్యేక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ మాట్లాడుతూ, రంజాన్ పండుగను అందరూ కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవాలని, నమాజులు చేసి పిల్లలను మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే, రంజాన్ మాసంలో పేదలకు దానధర్మాలు చేయడం ఎంతో పవిత్రమైన కార్యమని పేర్కొన్నారు. ఈద్ ప్రార్థనలో పాల్గొన్న వేలాదిమంది ముస్లిం సోదరుల కోసం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా కూల్ డ్రింక్స్ ఏర్పాటు చేయించారు, వీటిని శివ ప్రసాద్ ఐ.ఎం.ఎం భాషా చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు అనేకమంది పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7
విజయవాడ
మంగళవారం
1,ఏప్రిల్ 2025




## ఘనంగా నరసింహస్వామి ఊరేగింపు

**చెన్నేకొత్తపల్లి-నవభూమి** మండలంలోని మేడాపురం గ్రామంలో శనివారం ప్రారంభమైన లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు వైభవంగా జరుగుతు న్నాయి. ప్రతి ఏటా ఉగాది పండు గను పురస్కరించుకుని ఇక్కడ నా లుగురోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఆదివారం మూడో రోజు స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి తెల్లవారుజామున నుంచి గ్రామంలో ఊరేగించారు. స్థానికులే కాకుండా చుట్టు గ్రామల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. అదేవిధంగా ఆలయం చు ట్టూ పలహారపు బండ్లను తిప్పారు. సాయంత్రం స్వామివారి పంజుసేవకు కర్ణాటక ప్రాంతం నుంచి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఒంటికొండలో అక్కదేవతల ఉత్సవాలు: ఉగాది పండుగను పురస్కరించుకుని మండలపరిధి లోని ఒంటికొండ గ్రామంలో అక్కదేవతల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కొడప గానిపల్లి సమీపం నుంచి ప్రారంభమైన ఊరేగింపు ఆమిదాలకుంట, ప్రసన్నాయపేట, ఓబుళంపల్లి మీదుగా ఆదివారం సాగింది. ఆలయం చుట్టూ పలహారపు బండ్లు తిప్పారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు బారీగా తరలివచ్చి అక్కదేవతలను దర్శించుకుని పూజలు చేశారు. నాలుగురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు సోమవారం పరుష, కుంకాల కార్యక్రమంతో ముగుస్తాయి.

## అమలాపురం నియోజకవర్గం టీడీపీ మండల అధ్యక్షులు మృతి పట్ల తీరనిలోటు : ఎమ్మెల్యే ఆనందరావు




**ఉప్పలగుప్తం (నవభూమి):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజవర్గం ఇటీవల ఐ టిడిపి అధ్యక్షులు ఇద్దరు మృతి వివరాల్లోకెళ్తే అమలాపురం రూరల్ మండలం సాకూరు గ్రామానికి చెందిన నక్క లోవరాజు (బాబి) కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మరణించిన విషయం తెలిసింది సోమవారం సాకూరుగ్రామంలో ప్రధమ జయంతి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అయితా బత్తుల ఆనంద రావు పాల్గొని లోవరాజు చిత్రపటానికి, నివాళు లర్పించారు ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ గత రెండు రోజులు క్రితం ఉప్పలగుప్తం మండలానికి పేరాయి చెరువు ,చెందిన ఐ టి డి పి మండల అధ్యక్షులు మధుర రాజేష్ కరెంట్ షాక్ తో మృతి చెందిన పట్ల పార్టీకి తెలుగుదేశం పార్టీ తీరని లోటు అని కొనియాడారు, రెండు కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటదని, కొనియాడారు మృతి చెందిన ఐ టి డి పి అధ్యక్షులకు పవిత్ర ఆత్మ కలగాలని ఎమ్మెల్యే ఆనందరావు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడి సోంబాబు, అధికారి జయ వెంకటలక్ష్మి,దేశం శెట్టి లక్ష్మీనారాయణ,పోలమూరి ధర్మపాల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారు వెంకటేశ్వరరావు, చల్లింగి సాయిబాబు,ముత్తాబత్తుల రమణ, తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ చిత్రపటానికి పలువురు నాయకులు నివాళి




**ఉప్పలగుప్తం (నవభూమి):**ఉప్పలగుప్తం మండలంలోనిపేరాయి చెరువు గ్రామంలో మధుర నరసింహమూర్తి రెండవ కుమారుడు మధుర రాజేష్ కుమార్ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసింది.ఆ కుటుంబా న్ని కలిసి పరామర్శించడం జరిగింది బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్పి అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పొలమూరి మోహన్ బాబు, మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు, పేయ్యల విష్ణుమూర్తి గారు, ప్రముఖ పాత్రికేయులు ఆకుల సత్యనారాయణ,మద్దెశెట్టి సీతారామస్వామి ,సన్నగిల్లి మాజీసర్పంచ్ తొత్తర ముడీ నరసింహారావు, వన్నె చింతలపూడి మాజీ సర్పంచ్ పరమట మోహన్, బి.ఎస్.పి సీనియర్ నాయకులు జత్తుక సత్యనారాయణ, మధుర శ్రీను కాట్రు పురుషోత్తం, బూసి ప్రసాద్, అనంతరం ఉప్పలగుప్తం పంచాయతీ పేరాయి చెరువు కు చెందిన మధుర రాజేష్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై ఆకస్మిక మృతి చెందగా ఆ కుటుంబాన్ని సోమవారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శించారు. రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.రాజేష్ చిన్నవయసులో ఆకస్మిక మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. రాజేష్ తండ్రి నరసింహమూర్తి, కుటుంబ సభ్యులకు రమణారావు తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపి ఓదార్చి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో వైసిపి మండల కార్యదర్శి పినిపే జయరాజ్, నేరేడుమిల్లి శ్రీనివాసరావు, పందిరి సుబ్బరాజు గంటా లక్ష్మీ వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కలసపాడు మండలం వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్న రంజాన్ వేడుకలు

**కాశినాయన మార్చి 31 ( నవభూమి ) :**పవిత్ర రంజాన్ పండుగ మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని ఎగురామపురం గ్రామంలోని ఈద్గా వద్ద కొంతమంది ముస్లిం సోదరులు , స్వచ్ఛందంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ సోదరభావం శాంతి చిహ్నమే రంజాన్ పర్వదినం అన్నారు. 30 రోజులు పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టారని తెలిపారు. చక్కగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. కలుసపాడు ఎస్సై ఘన , మద్దిలేటి ఆధ్వర్యంలో ముస్లింలు మత ప్రార్థనల వద్ద ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ముందస్తు అరెస్టులు ఖండిస్తున్నాం:సిపిఎం




**మాడుగుల మార్చి 31 నవభూమి :**నారా లోకేష్ అచ్చుతాపురం రోడ్డు వెడల్పు శంకుస్థాపనకు వస్తున్న సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్ రాము , కర్రి అప్పారావు , కె స్వామి నాయుడు ను మందస్తు గా ఆరెస్టులు చేయాడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న సోమవారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ అచ్యుతాపురం రోడ్డు శంకు స్థాపనకు వస్తున్న కారణంగా రెండు రోజులు ముందు నుండే సిపిఎం నాయకులకు, నిర్వాసితుల నాయకుల ఇళ్లకు వెళ్ళి గృహ నిర్భందం చేయడం, ఫోన్లు చేసి బెదిరించడం, ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక చర్యని అన్నారు. ప్రజల తరుపున పోరాడుతున్న సిపిఎం నాయకులపై కక్షపూరితంగా వ్యవహరించి నిర్భందం చేసి ఉద్యమాలను అణిచివేయడం మూర?త్వమన్నారు. ఉద్యమాల పై నిర్భందాలు మోపితే కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు గతంలో నారా లోకెష్ పర్యాటన సందర్భంగా, నాయకులు పర్యాటనలకు వచ్చినప్పుడు ప్రజాసంఘాలు నాయుకులను సిపిఎం కార్యకర్తలను అరెస్టులు చేయబోమని అలా చేసినందుకు కామ్రేడ్లకు క్షమాపన చేబుతున్నామని ప్రకటించడం జరిందని గర్తు చేసారు.మరి ఆ మాట ఈరోజు ఎక్కడకు పోయిందని ప్రశ్నించారు.నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించకుండా రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ రోడ్డుకు శంకుస్థాపన చేయడం పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేయడమేనని అన్నారు.రోడ్డు నిర్మాణం కోసం పేద ప్రజల భూములు,ఇళ్లలు తీసుకొని ఎస్ఇజెడ్ కంపెనీల లాభాల కోసం కూటమి ప్రభుత్వం పని చేయడం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని తుంగలో తొక్కడమేనని అగ్రహం వ్యక్తం చేశారు.తాము అధికారం లోకి వచ్చిన వెంటనే జగన్ ప్రభుత్వం అడ్డగోలుగా చేస్తున్న భూసేకరణ లను నిలుపుదల చేసి పేదల పక్షాన నిలబడతామని చెప్పి అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వ మాట తప్పుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం, ఫ్యాకేజీ చెల్లించి, టిడిఆర్ బాండ్లు స్థానంలో నగదు రూపంలో పరిహారం ఇవ్వాలి. ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ ప్రకారం భూములు, ఇళ్లు, షాపులు కోల్పోయిన వారికి పరిహారం చెల్లించాలి.రోడ్డుకి ఇరువైపుల చిరు వ్యాపారం చేసుకుంటున్న వారు ఈ రోడ్డు విస్తరణ కారణంగా ఉపాధి కోల్పోతున్నారని వారికి ఉపాధి, పునరావాసం కల్పించాలని మందస్తు అరెస్టు చేయబోమని నారాలోకెష్ మాటలు నిలబెట్టుకోవాలని వెంకన్న డిమాండ్ చేస్తుంది.

### సీఎం జిల్లా పర్యటన నిమిత్తం మొత్తం 904 మంది

# పోలీసులతో పటిష్ట బందోబస్త్

◆ బందోబస్తు విధులలో అప్రమత్తంగా ఉండాలి ◆ ప్రతి ఒక్కరూ తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

◆ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించం ◆ జిల్లా ఎస్పీ తుషార్ దూడి





**బాపట్ల - నవభూమి :** ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నిమిత్తం మొత్తం 904 మంది పోలీసులతో పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ తుషార్ దూడి తెలిపారు.సోమవారం చిన్నగంజాం మండలం కొత్తగొల్లపాలెం గ్రామంలో బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చిన పోలీసులకు జిల్లా ఎస్పీ బ్రీఫింగ్ నిర్వహించారు.బందోబస్తు విధులను సెక్టార్ల వారీగా విభజించారు.మ్యాప్‌ను చూపుతూ సంబంధిత సెక్టార్లలో పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించవలసిన విధులు గురించి దిశ నిర్దేశం చేశారు.అనంతరం పోలీస్ అధికారులను సిబ్బందిని సెక్టార్ల వారీగా వారికి కేటాయించిన ప్రదేశాలలో వెళ్ళమని తెలిపి స్వయంగా సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించి పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసేందుకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిన్నగంజాం మండలం పెదగంజాం పంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెం గ్రామంకు విచ్చేయనున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా మొత్తం 904 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు.వీరిలో ఒకరు అడిషనల్ ఎస్పీ,ఏడుగురు డిఎస్పీలు,27 మంది సిఐలు,67 మంది ఎస్సైలు ఉన్నారన్నారు.మొత్తం బందోబస్తును 11 సెక్టర్లుగా విభజించడం జరిగిందన్నారు.బందోబస్తు విధులు పాల్గొనే పోలీస్ అధికారులు,సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారు.సమయపాలన పాటిస్తూ నిర్దేశించిన సమయానికి విధులకు హాజరుగా ఉండాలన్నారు.హెలిప్యాడ్ వద్ద ప్రజా ప్రతినిధులను కలుస్తారని,అనంతరం లబ్ధిదారుల గృహాలకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తారన్నారు.స్థానికంగా ఉన్న దేవాలయానికి వెళ్లి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రజా వేదిక వద్దకు వస్తారని తెలిపారు.ఆ ప్రదేశాలలో విధులు నిర్వహించే పోలీసులు కాన్వాయ్ వచ్చే సమయంలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.హెలిప్యాడ్,సభా వేదిక వద్ద,పార్కింగ్ ప్రదేశాలలో,ట్రాఫిక్ దారి మళ్లించే ప్రదేశాలలో,ఇతర ముఖ్యమైన విధులు నిర్వహించే సంబంధిత అధికారులకు భద్రతాపరమైన అంశాలపై పలు సూచనలు తెలియజేశారు.రోప్ పార్టీ,రూఫ్ టాప్,ట్రాఫిక్ విధులు చాల కీలకమని ప్రతి క్షణం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రవేశ మార్గాలలో ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపాలన్నారు.సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలకు సమయానికి నీరు,ఆహారం అందేవిధంగా చూసుకోవాలన్నారు. పోలీసు సిబ్బందికి వాటర్ బాటిళ్లు (లేదా) ప్యాకెట్లు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు.ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చెయ్యాలని సూచించారు.బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులకు,సిబ్బందికి ఏవైనా సమస్యలు,ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, బాపట్ల,చీరాల,రేపల్లె,సీసీఎస్ డిఎస్పీలు రామాంజనేయులు, మోయిన్, శ్రీనివాసరావు,జగదీష్ నాయక్‌లు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

### పేదల సేవలో పింఛన్‌కు

# నేడు చంద్రబాబు రాక

◆ ఏర్పాట్లు పూర్తిచేసిన ప్రజాప్రతినిధులు అధికారి యంత్రాంగం




**బాపట్ల - నవభూమి :** పేదల సేవలో పింఛన్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు బాపట్ల జిల్లా రానున్నారనిరాష్ట్ర సమాచార పౌరసంబంధాల,గృహ నిర్మాణ శాఖ మంత్రి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సోమవారం చిన్నగంజాం మండలం కొత్తగొల్లపాలెం గ్రామంలో ఏర్పాట్లను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల,గృహ నిర్మాణశాఖ మంత్రి గొలుసుపార్థసారథి,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ప్రభుత్వం బాధ్యతతో పంపిణీ చేస్తుందన్నారు.రాష్ట్రంలో 64లక్షల పెన్షన్లను ప్రతినెల 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతతో పంపిణీ చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు రూ.3వేల నుంచి4వేలకు ప్రభుత్వ వచ్చిన నెలలోనే పెంచడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం పేదల పెన్షన్లు రూ.వెయ్యి రూపాయలు పెంచడానికి 5 సంవత్సరాలు పట్టిందని ఆయన సందర్భంగా అన్నారు.రాష్ట్రంలో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం పెంచడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు.ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్తను తయారు చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసినప్పటికీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,జిల్లా ఎస్పీ తుషార్ దూడి,జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



## గుండుగోలనులో పార్ధసారథికి ఘన సన్మానం




**దెందులూరు మార్చి 31 నవభూమి** :భీమడోలు మండలం మన గుండుగొలను వాస్తవ్యులు కీర్తి శేషులు శ్రీ మామిళ్ళపల్లి గంగరాజు కుమారుడు శ్రీ మామిళ్ళపల్లి పార్ధ సారధి ఇటీవల ఏలూరు మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికవ్వటంతో స్వగ్రామంలోని గుండుగొలను పుర ప్రముఖులు ఆయనను ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. మన గుండుగొలను వాస్తవ్యులు వగ్వాల బ్రదర్స్ సన్స్ ఆధ్వర్యంలో శ్రీ గోపాల్ విలాస్ అధినేత శ్రీ వగ్వాల శ్రీరామ చంద్ర మూర్తి శ్రీ వగ్వాల కోటేశ్వరరావు (అపూర్వ సహోదరులు) వారి కుమారులు ఆదివారం సాయంత్రం శ్రీ విఘ్నేశ్వర ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పార్థసారథి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండుగొలను గ్రామ పుర ప్రముఖులు శ్రీ మామిళ్ళపల్లి కాళీ హనుమాన్ బాబు, శ్రీ వగ్వాల అచ్యుత రామారావు శ్రీ కొండా. గంగరాజు , శ్రీ కె. భీమేశ్వర రావు (ఏఇ) , శ్రీ బంటు రాజేంద్ర ప్రసాద్ బాబు , శ్రీ కృష్ణ మూర్తి మాస్టారు . సోషల్ యాక్టివిస్ట్ (తన గుండుగోలను కోసం ఎంతవరకైనా వాట్సాప్ గ్రూప్ అధినేత)టి. సుమన్ బాబు, శ్రీ తేరు వెంకటేశ్వరరావు . శ్రీ పచ్చా కోట్లు తదితరులతో పాటు గుండుగొలను ఆర్యవైశ్య సంఘం నాయకులు, సంఘ సభ్యులు పార్థసారథి కి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా పార్థసారథి బాబు మాట్లాడుతూ తనను సత్కరించిన గ్రామ పుర ప్రముఖులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉగాది సందర్భంగా శ్రీ పెద్దింట్లమ్మ ఆలయానికి వచ్చిన విరాళాల వివరాలు




**దెందులూరు మార్చి 31 నవభూమి** :ఏలూరు జిల్లాలోనే అత్యంత ప్రసిద్ధి కాంచిన కైకలూరు మండలం కొల్లేటికోట లో ఉన్న చల్లని తల్లి శ్రీ పెద్దింట్లమ్మ తల్లి ఆలయంలో ఉగాది సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అమ్మవారి ఆలయానికి విరాళాలు అందజేశారని శ్రియ పెద్దింట్లమ్మ ఆలయ ఈవో కార్యనిర్వాహక అధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు.శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం కొల్లేటికోట ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన ఆదాయం - 9370/-అంతరాలయ దర్శనం ద్వారా వచ్చిన ఆదాయం -9200/-కేశఖండనశాల ద్వారా వచ్చిన ఆదాయం-1000/-పెద్ద తీర్థం ద్వారా వచ్చిన ఆదాయం %-% 150/-చిన్న తీర్థం ద్వారా వచ్చిన ఆదాయం -1900/-లడ్డు ప్రసాదం ద్వారా వచ్చిన ఆదాయం-24270/-రూమ్స్ అద్దె ద్వారా వచ్చిన ఆదాయం- 600/-ఫొటోస్ అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం- 2760/-విరాళం ద్వారా వచ్చిన ఆదాయం - 1230/-ఈరోజు వచ్చిన మొత్తం ఆదాయము-50,480/-వచ్చిందని శ్రీ పెద్దింట్లమ్మ ఆలయ కార్య నిర్వాకాధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**అమలాపురం మార్చి 31( నవభూమి ప్రతినిధి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం. పి గన్నవరం. రాజోలు. నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సుమారు నెల రోజులపాటు ఉపవాస దీక్షలు పాటించారు. ఆయా ప్రాంతాలలోనే దర్గా లలో వద్దకు వెళ్లి సామూహిక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనలో అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ .పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ .కార్మిక శాఖ మంత్రి సుభాష్ పాల్గొని శుభాకాంక్షలు తెలియ జేసీ. పాల్గొని ప్రార్థనలు చేస్తూ. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారందరూ అల్లాను వేడుకున్నారు. బంధు మిత్రులతో కలిసి భోజనం చేశారు..



# ఉగాది ఉత్సవం

**భీమవరం-నవభూమి :** ఉగాది పచ్చడిలో తీపి, చేదు, పులుపు, ఉప్పు, కారం, వగర ఎలా అయితే ఉంటాయో మన జీవితంలో వచ్చే మంచి, చెడులను సమానంగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకాంక్షించారు. ఆదివారం విష్ణు ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కలెక్టర్‌కు వేద పండితులు, అర్చకులు స్వాగతం పలుకగా, గోమాతకు ఆమెతో పాటు ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతిని వెలిగించి ఉగాది వేడుకలు ప్రారంభించి ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా అభివృద్ధి చేసేందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నరన్నారు. విశ్వావసు నామ సంవత్సరంలో అన్నివర్గాలకు అనుకూలంగా ఉందని ఈమని రామచంద్రాస్వామి పంచాంగ శ్రవణం వినిపించారు. పలువురు కవులు కవి సమ్మేళనం నిర్వహించి ఆహుతులను ఉత్సాహపరిచారు. భీమవరా నికి చెందిన



డి.రామనాగేశ్వర రావు, పంపన సాయిబాబు, చిర్రావూరి లక్ష్మీనారాయణ, కాళ్లకూరి శర్మ వేదికపై వారి చూపిన సాహిత్య పఠిమ ఆకట్టుకున్నాయి. చివరిగా కవులను, కళాకారులను, సంఘ సేవకులను మెమెంటో, సర్టిఫికెట్ను అందజేసి ఘనంగా సన్మానించారు. పలు పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## హైకోర్టు బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా పితాని చంద్రశేఖర్ రెడ్డి



**మామిడి కుదురు.. మార్చి31. నవభూమి** :మార్చి 27న జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో తూర్పు గోదావరి జిల్లా మామిడి కుదురు మండలం పెద్దపట్నం గ్రామానికి చెందిన పితాని చంద్రశేఖర్ రెడ్డి జాయింట్ సెక్రటరీగా విజయం సాధించారు. చంద్రశేఖర్ రెడ్డిని గ్రామస్తులు మరియు రాజోలు బార్ అసోసియేషన్ సభ్యులు దొంగ రామ్మోహన్ సత్తిరాజు స్వామి నీతి పూడి సత్యనారాయణ. తల్లా నాగరాజు .వీర వెంకటేశ్వరరావు మరియు సభ్యులు అభినందించారు.

## ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్ రఘునాథ రెడ్డి



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ముస్లిం సోదర,సోదరీమణులందరికి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి సోమవారం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.పవిత్రమైన రంజాన్ పర్వదినం మన అందరిలో సోదర భావం, సమానత్వం, సమైక్యతా స్ఫూర్తిని పెంపొందించి,కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**బాపట్ల-నవభూమి** :వేసవి కాలంలో పాదచారులు ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి బాపట్ల తహసిల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచి నీటి చలివేంద్రాన్ని బాపట్ల ఆర్డీఓ గ్లోరియా,తహసిల్దార్ సలీమా,మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు.మంచి నీరు కూడా డబ్బు పెట్టి కొనవలసిన పరిస్థితి ఏర్పడిన రోజులలో వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి చల్లని మంచి నీటిని ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డీఓ గ్లోరియా తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్-ఉల్-ఫితర్



**కాశినాయన మార్చి 31 ( నవభూమి ):**ఈద్-ఉల్-ఫితర్ పండుగను మండలంలోని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మండల కేంద్రమైన నరసాపురం, మరియు ఉప్పులూరు, మూలపల్లి, గంగనపల్లి , గొంటువారిపల్లీ , బాలాయపల్లి, వరికుంట్ల, ఆకుల నారాయణ పల్లి , అంబవరం, సావిసెట్టిపల్లి , కోడుగులపాడు గ్రామాలలోని ఈద్గా ల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన చేసుకున్నారు. ముస్లిం సోదరులు గత 30 రోజులుగా కఠినమైన ఉపవాస ఉండి తమకు పవిత్రమైన ఈద్గా ల వద్ద వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా ఈద్ ముబారక్ అంటూ ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు . అనంతరం పేదలకు దాన , ధర్మం చేశారు.

## భారత్ పెట్రోలియం పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం

**బాపట్ల - నవభూమి :** కొత్త నందాయపాలెం ఎంపీటీసీగా తన సెగ్మెంట్ పరిధిలోని భారత్ పెట్రోలియం వారి పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం చాల సంతోషంగా ఉందని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు అన్నారు.నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైసిపీ సినియర్ నాయకులు మందపాటి పరమానంద కుమార్ పాల్గొన్నారు.అనంతరం భారత్ పెట్రోల్ బంక్ భార్గవి స్కూల్ అధినేత పేరాల వెంకట సురేష్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# సాగుకు ఈ ఏడాది కలిసివస్తుందన్న పండితులు



**రాజాం-నవభూమి.** ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు మెరుగైన ఉపాధి కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కూలీలకు ఏప్రిల్, మే, జూన్ నెలల్లో పని కల్పించాలని భావిస్తోంది. వేసవి ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఇందులో ఐదు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనుంది. ఇటీవల అమరావతిలో రెండ్రోజుల పాటు కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి దిశానిర్దేశం చేశారు. ఆ మేరకు జిల్లా యంత్రాంగం గ్రామాల్లో ఏయే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి, ఏమేర నిధులు అవసరమో ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది.చెరువుల పునరుద్ధరణగడచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చెరువుల్ని నీరు కార్చేసింది. జిల్లావ్యాప్తంగా చెరువుల్లో తట్టెడు మట్టి తీయించలేదు. దీంతో చెరువుల్లో పూడికలు పేరుకుపోయాయి. కట్టలు శిథిలావస్థకు చేరాయి. నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయి ఎండిపోతున్నాయి. దీంతో చెరువుల పునరుద్ధరణ, జల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. తొలిదశలో గ్రామానికో చెరువును ఎంపికచేసి పూడిక తీయించి, చెరువుకట్ట బలోపేతం చేసేలా ఉపాధి నిధులు వెచ్చించనుంది.సగటు వేతనానికి బరోసాచాలామంది ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కావడం లేదు. దీంతో నిరాశతో ఉన్న కొంతమంది కూలీలు పనులకు దూరంగా ఉంటున్నారు. ఈ పరిస్థితుల్లో వేసవిలో రోజూ కనీస సగటు వేతనం రూ.300 దక్కేలా అధికారులు పనులు చూపించాల్సి ఉంటుంది. ఇందుకోసం నాలుగు గంటలు పని చేస్తే కూలి గిట్టుబాటయ్యేలా బృందానికి కొలతలతో మార్కింగ్ ఇస్తారు. ప్రతి శుక్రవారం రోజ్‌గార్ దివస్ సందర్భంగా పనుల మార్కింగ్, వేతనాలపై కూలీలకు అవగాహన కల్పిస్తారు.పశువులకు నీటి తొట్టెలుప్రతి గ్రామంలో పశువులకు నీటితొట్టెలను పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారు. ఎక్కడెక్కడ నీటితొట్టెలు నిర్మించాలో అధికారులు నిర్ణయించాక పనులు ప్రారంభిస్తారు. పశువులు, మేకలు, గొర్రెలు తిరిగే మార్గంలో బోరు, పంచాయతీ కుళాయిలు ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్మాణ పనులు చేపడతారు. ఏప్రిల్ నెలాఖరుకు నీటితొట్టెల నిర్మాణం పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలందాయి.ఫీడర్ ఛానళ్ల మరమ్మతులుప్రతి మూడేళ్లకోసారి పూడికతీత పనులు చేపట్టాలి. అయితే ఈ నిర్ణయానికి గత ప్రభుత్వం తిలోదకాలిచ్చింది. ఫలితంగా ఫీడర్‌ఛానళ్లలో పూడికలు పేరుకుపోయి, ఆనవాళ్లు కోల్పోయాయి. కూలీలకు పనుల కల్పనలో భాగంగా వీటి రూపురేఖలు మారనున్నాయి. పనులకు సంబంధించి మూడు దశల్లో ఫొటోలు తీసి నమోదు చేయాలి. పూడిక తొలిగితే శివారు భూములకు సాగునీరందేలా చూస్తారు.ఫాంపాండ్ల నిర్మాణంఫాంపాండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. వ్యవసాయ భూముల్లో పడిన వాననీటిని ఒడిసిపడితే నీటిఎద్దడిని కొంతమేర తగ్గించవచ్చన్న ఆలోచనతో వీటి నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఉపాధి పనులకు వచ్చే కూలీలలో 20 శాతం మందిని ఈ పనులకు మళ్లించేలా అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్దేశాల మేరకు వేసవి ప్రణాళికలను ఆయాశాఖల అధికారులు తయారుచేస్తున్నారు.

# ఆకట్టుకున్న ఉగాది పంచాంగ శ్రవణం



**విజయనగరం-నవభూమి :** విశ్వావసు నామ సంవత్సరంలో వ్యవసాయం బాగుంటుందని, పంటలు సమృద్ధిగా పండుతాయని ఉగాది పంచాంగ శ్రవణంలో పండితులు వెల్లడించారు. దాదాపు అందరూ ఇదే అభిప్రాయాన్ని చెప్పారు. పంటలకు మంచి ధరలు కూడా దక్కుతాయన్నారు. ఈ తెలుగు సంవత్సరం రైతుకు పూర్తి అనుకూలంగా ఉందని ప్రకటించారు. కాగా తెలుగు సంవత్సరాది (ఉగాది) వేడుకలు జిల్లాలో ఆదివారం వైభవంగా జరిగాయి. ఉదయానే మామిడాకుల తోరణాలతో గృహాలను అలంకరించారు. పూలతో ఇళ్లలోని దేవుని గదులను ముస్తాబు చేశాక కుటుంబాల సమేతంగా ఉగాది పచ్చడిని రుచి చూశారు. సంప్రదాయ వస్త్రధారణలతో ఆలయాలకు బయలుదేరారు. అనంతరం పంచాంగ శ్రవణాన్ని విన్నారు. రైతులు ఏరువాక చేపట్టారు. ఇక జిల్లా అధికార యంత్రాంగం కలెక్టరేట్‌లో ఉగాది వేడుకలు నిర్వహించింది. అధికారులు, ప్రజాప్రతినిధులు సంప్రదాయ వస్త్రధారణతో హాజరయ్యారు. మరోవైపు దేవదాయశాఖ పరిధిలో ఉన్న అన్ని ఆలయాల్లోనూ పంచాంగ శ్రవణం జరిగింది. పైడిమాంబ ఆలయం, రామతీర్థం కోదండరామాలయాన్ని వందలాది మంది దర్శించారు. ఆపై పంచాంగ శ్రవణం వింటూ నక్షత్రం, రాశి ఆధారంగా విశ్వావసునామ సంవత్సరంలో తమ జాతకం ఏ విధంగా ఉంటుందో తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ ఏడాది పంటలు సమృద్ధిగా పండుతాయని, ధాన్యం ధరలు పెరుగుతాయని పురోహితులు వివరించారు. రాజకీయ నాయకుల్లో ఎక్కువ మందికి పదవులు లభించనున్నాయని, రాజకీయ అస్థిరతకు అవకాశం లేదని, ఆంధ్రప్రదేశ్‌తో పాటు విజయనగరం జిల్లా కూడా అభివృద్ధి బాటలో పయనిస్తుందని పండితులు తమ, తమ పంచాంగ శ్రవణంలో పేర్కొన్నారు.అభివృద్ధిలో భాగస్వాములవ్వండిమంత్రి కొండపల్లి శ్రీనివాస్జిల్లా అభివృద్ధిలో అందరూ భాగస్వాములవ్వాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన ఉగాది వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అందరం కలిసికట్టుగా జిల్లాను, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాక్షించారు. వేడుకల్లో వారణాసి వెంకట నారాయణ ధర్మారావు శర్మ పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం వేద పండితులను మంత్రి సత్కరించారు. సంగీత నృత్య కళాశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన అలరించింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే అతిథి గజపతిరాజు, ఎమ్మెల్సీలు సురేష్‌బాబు, రఘురాజు, తూర్పుకాపు కార్పొరేషన్ చైర్‌పర్సన్ పాలవలస యశస్విని, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, జేసీ సేతుమాధవన్, డీఆర్ఓ శ్రీనివాసమూర్తి, ఆర్డీవో డి.కీర్తి, దేవదాయ శాఖ ఏసీ శిరీషా, పర్యాటక శాఖాధికారి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.ఆ గ్రామంలో ఏప్రిల్ 3న ఉగాది అన్నిచోట్లా ఉగాదిని ఆదివారం జరుపుకున్నారు. ఆ గ్రామంలో మాత్రం మరో రోజున నిర్వహిస్తారు. పూర్వీకుల నుంచి అక్కడ ఏరువాక ముహూర్తం నాడే ఉగాది వేడుకలను జరుపుకో వడం ఆనవాయితీ. బాడంగి మండలం గజరాయునివలస గ్రామంలో అందరిలా ఆదివారం ఉగాదిని జరుపుకోలేదు. ఏప్రిల్ 2న బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత గురువారం వేకువజామున (3న)ఉగాది జరుపుకోవాలని పెద్దలు నిర్ణయించారు. ఆ మేరకు గ్రామంలో చాటింపు వేశారు. మైకులో కూడా ప్రకటించారు. ఇదే పద్ధతిని దశాబ్దాల తరబడి పాటిస్తున్నారు. ఉగాది నాడు పంచాంగ శ్రవణం మాత్రం జరుపుతారు. అసలైన ఉగాదిని బుధవారం (ఏరువాక ముహూర్తాన) జరుపుకుంటారు. ఆ రోజు రైతులంతా కొత్త నాగళ్లతో వేకువజామున దుక్కిదున్ని గెత్తం జల్లుతారు. పూజలు చేస్తారు. పశువులను అలంకరిస్తారు. అందరూ కొత్త బట్టలు ధరించి ఆడపిల్లలకు సారె పెడతారు.

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణకు గ్రీన్ సిగ్నల్



**ఏలూరు-నవభూమి :** జిల్లాలో పాఠశాలల పునర్వ్య వస్థీకరణ దాదాపు కొలిక్కివచ్చింది. జగన్ ప్రభుత్వ పాలనలో విధ్వంసానికి గురైనన ప్రాథమిక తరగతులను తిరిగి ఆయా పాఠశాలలకే చేర్చడంతో పాటు, క్లస్టర్లలోని పంచాయితీ యూనిట్‌గా అన్ని వసతులతో మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటుచేయడానికి జిల్లా విద్యాశాఖ సమాయత్తమవు తోంది. పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్తగా ఏర్పాటుచేయ తలపెట్టిన ఐదు రకాల బడులకు సంబంధిత పాఠశాలల ఎస్ఎంసీ (స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ)ల నుంచి ఆమోదం తీసుకున్న తర్వాతే వీటిని ప్రారంభిస్తున్నారు.జిల్లాలో మొత్తం 1609 ప్రభుత్వ పాఠశాలలుండగా 30 పాఠశాలల ఎస్ ఎంసీలు తీర్మానాలు ఇచ్చేందుకు కొన్ని ప్రత్యామ్నాయాలను విద్యాశాఖ ముం దుంచాయి. వాటిని కూడా ఒప్పించి ఐదు రకాల బడుల ఏర్పాటుకు పూర్తి స్థాయిలో విద్యాధికారులు సన్నద్ధమవుతున్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తెరిచే నాటికి ఐదు రకాల బడులను సిద్ధంచేయడానికి చురుకుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.కొత్తగా 296 మోడల్ ప్రైమరీ స్కూళ్లుజిల్లాలోని 27 మండలాలను 111 క్లస్టర్లుగా విభజించారు. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు భోదించేలా కొత్తగా 296 మోడల్ ప్రైమరీ స్కూళ్లను ప్రారంభించనున్నారు. తరగతుల విలీనానికి అవకాశంలేని, సహజ సిద్ధ అడ్డంకులున్న (జాతీయ రహదారులు, చెరువులు, కాల్వలు) ప్రస్తుత 1 నుంచి 5వ తరగతి బేసిక్‌ప్రైమరీ స్కూళ్లను అక్కడే కొనసాగిస్తారు. ఇక 1, 2 తరగతులతోపాటు పూర్వ ప్రాథమిక తరగతులతో కూడిన ఫౌండేషనల్ ప్రైమరీ స్కూళ్లు ఏర్పాటవుతాయి. జిల్లాలో బేసిక్ ప్రైమరీ, ఫౌండేషనల్ స్కూళ్లు 894 ప్రారంభిస్తారు. అదనంగా 207 హైస్కూళ్లు ఉంటాయి. కేవలం ఉన్నత పాఠశాలలు మినహా, మిగతా 4రకాల బడులలో ప్రీప్రైమరీ %-% 1, 2 (ఎల్‌కేజీ, యూకేజీ) తరగతులుంటాయి. ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించే శాటిలైట్ పాఠశాలల సంఖ్యను మహిళా శిశు సంక్షేమశాఖ నిర్ణయిస్తుంది. ఇప్పటికే నిర్వహిస్తోన్న అంగన్‌వాడీ కేంద్రాలన్నీ శాటిలైట్ స్కూల్స్‌గా మారి పోతాయి. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లోవున్న సుమారు 1.40 లక్షల మంది బాలబాలికలు కొత్తగా పునర్వ్యవస్థీకరణ అనంతరం ఏర్పాటయ్యే ఐదురకాల బడుల్లో ఉంటారనేది విద్యాధికారుల అంచనా.సర్‌ప్లస్ టీచర్ల సర్దుబాటుపాఠశాలల పునర్వ్యవస్థీకరణ అనంతరం ప్రభుత్వ మార్గదర్శకాలమేరకు ఉపాధ్యాయుల అవసరత, కొరతను తేల్చనున్నారు. ఇంతకుముందు సేకరిం చిన గణాంకాల ప్రకారం పాఠశాల విద్య పరిధిలో ఏర్పాటయ్యే 4రకాల బడులకు ఎస్జీటీ కేడర్ టీచర్లు 3,322 మంది, స్కూల్ అసిస్టెంట్‌కేడర్ ఉపాధ్యాయులు 2,996 మంది అవసరమవుతారని గుర్తించారు. అవసరానికి మించి మిగులు (సర్‌ప్లస్) ఉపాధ్యాయుల్లో 35మంది ఎస్జీటీలు, 431మంది స్కూల్ అసిస్టెంట్లు ఉన్నారని నిర్ధారణకు వచ్చారు. సవరించిన పునర్వ్యవస్థీక రణ డేటాప్రకారం టీచర్ల అవసరత, సర్‌ప్లస్ గణాంకాల్లో కొద్దిపాటి మార్పు లు ఉండవచ్చు. సర్‌ప్లస్ స్కూల్అసిస్టెంట్లను మోడల్ ప్రైమరీ స్కూళ్లకు హెచ్ఎంలుగా నియమించి, ఎస్జీటీలను డీఈవో పూల్‌లో ఉంచేలా నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. దీనిపై అధికారిక నిర్ణయం వెలువడలేదు.

## నల్ల బ్యాడ్జీలతో ముస్లిం సోదరుల నిరసన



**మామిడికుదురు మార్చి 31 నవభూమి..** రాజోలు పి గన్నవరం నియోజకవర్గం లలో కొమరోడలో మ సిస్ రహి రహీం మసీదులో సోమవారం వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ యూనిస్ షరీఫ్ మాట్లాడుతూ ముస్లిం సోదరుల మనో భావాలను విఘాతం కలిగిస్తున్న వక్ఫ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంటులో గళం ఎత్తాలని చెప్పారు. పార్లమెంటులో బిల్లు వెనక్కి తీసుకొనేంత వరకు వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తామని ఆయన వెల్లడించారు.

## రంజాన్ సందర్భంగా జిల్లాలో పటిష్ట బందోబస్తు








**బాపట్ల-నవభూమి :** రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదర, సోదరీమణులు అత్యంత పవిత్రంగా జరుపుకుంటారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకుని సోమ వారం ముస్లింలు ప్రార్థనలు నిర్వహిస్తున్న ఈద్గా,మసీదుల వద్ద జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ముస్లిం సోదరుల ప్రార్థనలకు ఎలాంటి ఆటంకాలు,అవాంతరాలు జరుగకుండా,ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు చేపట్టామన్నారు.వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టామన్నారు.కుల మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా సందేశాలు,వదంతులు వ్యాప్తి చేస్తే ఇటువంటి వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సోషల్ మీడియాపై నిఘా ఉంచామన్నారు.

## ఉగాది సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్.కోడూరు గ్రామస్తులు



**మాడుగుల మార్చి 31 నవభూమి** :మాడుగుల : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో ఉగాది సందర్బంగా మోద కొండమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణం లో గ్రామస్తులు మొక్కలు నాటారు.గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఆధ్వర్యం లో ఉగాది సందర్భంగా రామాఫలం , సీతాఫలం మొక్కలను అమ్మవారిఆలయ ప్రాంగణం లో నాటారు.ఈ కార్యక్రమం లో జల్దు హరి ప్రసాద్ , మాజీ స్కూల్ చైర్మన్ మల్లిపాటి శ్రీనివాస రావు , రావల కాంతారావు , గాడి రాజు , గాడి కొండల రావు , పంచాయితీ స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన విద్యుత్ డిఈఈ



**మాడుగుల మార్చి 31 నవభూమి** :మాడుగుల విద్యుత్ సబ్ డివిజన్‌విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అడపాక సురేష్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు. ఇప్పటి వరకు వడ్డాది సెక్షన్ గా పరిగణించే విద్యుత్ కార్యాలయాన్ని మాడుగుల సెక్షన్ కార్యాలయం గా మార్పు చేశారు.దీంతో మాడుగుల డి ఈ గా పరిగణించనున్నారు.

# ద్వారకాతిరుమలలో ఉగాది ఉత్సవం



**ద్వారకాతిరుమల-నవభూమి** చిన్న తిరుపతి శ్రీవారి దివ్య క్షేత్రంలో స్వామివారికి ఉగాది ఉత్సవం ఆదివారం రాత్రి కదురమణీయంగా జరిగింది. గరుడాళ్వార్ కూడలిలోని ఉగాది మండపంలో ఆలయ అర్చకులు వైభవోపేతంగా వేడుక నిర్వహిం చారు. ఆలయంలో ఉభయదేవేరులు, గోదాదేవితో కలసిన శ్రీవారి ఉత్సవమూర్తులను సాయంత్రం వెండి శేషవాహనంపై ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకారం చేశారు. అనంతరం మేళతాళాలు, సన్నాయి వాయిద్యాలు. అర్చకులు, పండితుల వేదమంత్రోచ్చరణ నడుమ ఆలయ ప్రధాన రాజగోపురం మీదుగా శ్రీవారు కొలువుదీరిన వాహనం ఉగాది మండపం వద్దకు తరలివెళ్లింది. అర్చకుల వేదమంత్రోచ్చరణ నడుమ శేషవాహనంపై అట్టహాసం గా మండపం వద్దకు చేరుకున్న స్వామి, అమ్మవార్లకు భక్తులు నీరాజనాలు సమర్పించారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో రజిత సింహాసనంపై శ్రీవారిని ఉంచి అలంకరించి పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు, పండితులు పంచాంగ శ్రవణం చేశారు. ఆలయ చైర్మన్ రాజా ఎస్వీ సుధాకరరావు ఆధ్యర్యంలో ఈవో ఎన్వీ సత్యనారాయణమూర్తి, ఈఈ భాస్కర్ ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించాశారు. పండితులు పంచాంగ శ్రవణం చేసి రాశి ఫలాలను చదివి భక్తులకు వినిపించారు. ఆ తర్వాత పండితులు, దాతలకు సత్కారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## మాడుగుల పంచాయితీ ఈఓ , పాలక వర్గంపై పోలీసులకు పిర్యాదు



**మాడుగుల మార్చి 31 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక పంచాయితీ ఈఓ , పాలక వర్గం పై డిపాజిట్ దారులు శనివారం సాయంత్రం పోలీసులకు పిర్యాదు చేశారు.పంచాయితీ చెందిన దుకాణాలు వేలం పాట కార్యక్రమాన్ని రెండు రోజుల నుంచి వాయిదా వేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.114 మందితో డిపాజిట్లు కట్టించుకొని రెండు రోజుల నుంచి వేలం పాట వాయిదా వేస్తున్నట్లు నోటీసు పెట్టారు.డిపాజిట్ దారులను మోసం చేశారంటూ వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## పరమ శివునికి నీడ కల్పించిన రమేష్ దంపతులు



**మాడుగుల మార్చి 31 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో మాడుగుల నుంచి సాగరం వెళ్ళే రహదారిలో గండి వారి కళ్ళాల వద్ద రైతుల సహకారం తో నిర్మించిన శివపార్వతుల విగ్రహాలకు గ్రామానికి చెందిన భక్తులు నీడ కల్పించారు.గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కొట్యాడ రమేష్ దంపతులు పరమ శివునికి నీడ కోసం షెడ్డు నిర్మించారు.65 వేల రూపాయల తో షెడ్డు నిర్మించి స్వామి వారిపై వారికి ఉన్న భక్తిని చాటుకున్నారు.షెడ్డు నిర్మించడానికి కారణం ఎండకి , వానకి తడుస్తుండడం తమను కలవరపెట్టింది అని అందుకే షెడ్డు నిర్మించా మని ఆయన తెలిపారు.

## నేడు పెన్షన్ పంపిణీలో కూటమి నాయకులు పాల్గొనాలి


### ప్రెసిడెంట్లకు,కూటమి నాయకులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పిలుపు



**బాపట్ల- నవభూమి :** మంగళవారం ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల లోపు అధికార యంత్రాంగంతో పాటు వార్డులలో వార్డు నాయకులు పంచాయితీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లను లబ్ధిదారులకు అంద జేయాలి అని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. పెన్షన్ పంపిణీ చేసి ఆ చిత్రాలను పార్టీ కార్యాలయాలకు సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మోద కొండమ్మ అమ్మవారి ఆలయానికి మినరల్ వాటర్ ప్లాంట్, ఆర్థిక సహాయం చేసిన భక్తులు






**మాడుగుల మార్చి 31 నవభూమి :**మాడుగుల : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు మినరల్ వాటర్ ప్లాంట్ ఆర్థిక సహాయం చేసారు.గ్రామానికి చెందిన ముమ్మిన సత్యారావు మమతలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రవీణ్ కుమార్ సంధ్య దంపతులు , కుమార్తె వాసవి వరప్రసాద్ దంపతులు కలిసి అమ్మవారి ఆలయానికి మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆర్థిక సహాయం చేసారు.ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు అభినందించారు.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ , పడాల అప్పల నాయుడు , ముమ్మిన రమణ బాబు ఎంపీటీసీ , అప్పాన నాయుడు , వాటర్ ప్లాంట్ దాత ప్రవీణ్ కుమార్ , జాజీ మొగ్గల చిరంజీవి , జొన్నపిల్లి నాగరాజు , కలిమి గోపాల్ , కలిమి శివ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పురస్కరించుకొని పలువురు నిరుపేద.. మహిళలకు చీరలు పంపిణీ

**మణికేశ్వరం, మార్చి 31 (నవ భూమి )** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని మణికేశ్వరం గ్రామంలో పలువురు నిరుపేద 23మంది మహిళలకు చీరలు పంపిణీఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా. షేక్ రఫీ,మస్తాన్ వలి, కరిముల్లా,వలి తదితరులు పాల్గొన్నారు.



# అక్రమార్కులకు అధికారుల అండ!



**ఏలూరు-నవభూమి** :క్వారీ నిర్వహణకు మైనింగ్‌శాఖ, పర్యావరణ శాఖ(ఈసీ), కాలుష్య నియంత్రణ మండలితో పా టు సీఎఫ్ఈ, సీఎఫ్‌వో అనుమతులు తీసుకోవాలి. రవాణాకు సంబంధించిన పర్మిట్లు తీసుకుని తవ్విన ఖనిజం తరలించుకోవాలి. అవేమి లేకుండా దెందు లూరు, ఉంగుటూరు నియోజకవ ర్గాల్లో పలు గ్రామాల్లో కొందరు పొలాల్లో 15 అడుగుల లోతుకు ఎక్స్‌వేటర్లతో తవ్వి రెండు జిల్లాలకు సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చింతలపూడి, నూజివీ డు, చాట్రాయి, కొయ్యలగూడెం, టి.నరసా నరసాపు రంలో యథేచ్ఛగా అక్రమ క్వారీయింగ్ జరుగుతోం ది. ఇసుక రీచ్‌ల ఏర్పాట్లతో అధికారులు క్యాంపులకు వెళ్లిపోవడంతో నిఘా కొరవడింది. కిందిస్థాయిలో క్వారీల్లో అక్రమాలకు బడాబాబులు తెరతీస్తున్నారు. ఇప్పుడు వేసవి సీజన్‌లో ఇళ్ల నిర్మాణాలకు గ్రావెల్, ఇతర మెటల్స్ అవసరాలకు డిమాండ్ ఉంది.సొంత లాభం కోసం..వైసీపీ ప్రభుత్వంలో అధికారులు చూసీచూడన ట్లు వ్యవహరించారు. ఇప్పుడు కూడా అదే వ్యవహా ర శైలితో సొంత లాభం చూసుకోవడంతో ప్రభుత్వా దాయానికి గండి పడుతోందని విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. కిందిస్థాయిలో సిబ్బంది కొందరు అధికా రులకు మామూళ్లు ఎర చూపించి క్షేత్రస్థాయికి వెళ్లనీయకుండా చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఖనిజాన్ని బట్టి క్యూబిక్ మీటరుకు రూ.100 నుంచి రూ.220 వరకు రాయల్టీ చెల్లించాల్సి ఉంది. అక్రమ మైనింగ్‌తో ఈ ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేర డం లేదు. ఈ ఏడాది మైనింగ్ శాఖ ద్వారా జిల్లాలో రూ.143.11 కోట్లు ఆదాయం లక్ష్యం కాగా ఇప్పటి వరకు కేవలం రూ.110.13 కోట్లే లభించింది. ఇక రూ.30 కోట్ల పైమాటే వసూళ్లు కావాల్సి ఉంది. ఇదీ వసూలు కావడం అనుమానమే. దీనికి ప్రధాన కార ణం అక్రమాల నిరోధం పేరిట ప్రభుత్వం కొద్దికాలం పర్మిట్లు నిలిపివేయగా, ఇతర మైన్ల నుంచి అ?ధికారు లు రాయల్టీని వసూలు చేయడంలో చేతివాటం చూపారని ప్రచారం జరుగుతోంది. జిల్లాలో ద్వారకా తిరుమలలో బాల్ క్లే, కొయ్యలగూడెం, చింతలపూడి, చాట్రాయి మండలాల్లో రోడ్డు మెటల్, భీమడోలు, ఉంగుటూరు, టి.నరసాపురం, చాట్రాయి, ముసునూ రులో గ్రావెల్ క్వారీలు ఉన్నాయి. ఇవే ప్రధాన ఆదాయ వనరులుగా గనులశాఖ చూపిస్తోంది. మిగిలిన మండలాల్లో గనులను పర్యవేక్షించకుండా గాలికొదిలేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఒక అధికా రి కొద్ది నెలల్లో ఉద్యోగ విరమణ చేయనుండడంతో అక్రమ క్వారీయింగ్‌ను చూసీచూడనట్లు వ్యవహరి స్తున్నారన్న ఆరోపణలున్నాయి. కీలకమైన రాయల్టీ ఇన్‌స్పెక్టర్ డిప్యూటేషన్‌పై విజయవాడ డైరెక్టర్ కా ర్యాలయంలో పనిచేస్తున్నారు. టెక్నికల్ అసిస్టెంట్ పోస్టు ఒకటి ఖాళీగా ఉంది. ఈ పోస్టులో కాంట్రాక్టు పద్ధతిలో రిటైర్డు ఉద్యోగితో పనులు చేయిస్తున్నారు. ఈ విషయాలపై గనులశాఖ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్‌ను వివరణ కోరేందుకు ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబా టులో లేరని సిబ్బంది చెబుతున్నారు.

# ప్రతి గింజా కొంటాం



**భీమవరం-నవభూమి** :రాష్ట్రంలోనే రబీ సాగులో అత్యధికంగా ధాన్యం ఉత్పత్తి అయ్యే జిల్లా పశ్చిమ గోదావరి. రొయ్య, చేపల సాగు అధికం కావడంతో వరిసాగు తగ్గింది. లేదంటే మరింత ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్న జిల్లా. అయినప్పటికీ ప్రస్తుత రబీ సీజన్‌లో ఆరు లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక చేసింది. పౌర సరఫరాల కార్పొరేషన్ ఆ దిశగా కసరత్తు ప్రారంభించింది. డివిజన్‌ల వారీగా సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. గత ప్రభుత్వంలో ధాన్యం విక్రయించడానికి రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నిబంధనలను సడలించారు. గడిచిన ఖరీఫ్‌లో విజయవంతంగా అమలు చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన విధానం వల్ల ఖరీఫ్‌లో రైతులు సునాయాసంగా ధాన్యాన్ని అమ్ముకోగలిగారు. రెండు రోజుల వ్యవధిలోనే రైతు ఖాతాల్లో సొమ్ములు జమ అయ్యాయి. ప్రస్తుత రబీ సీజన్‌లో అదే తరహాలో సొమ్ములు జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. జిల్లాలో రెవెన్యూ డివిజన్‌ల వారీగా సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. జిల్లా పౌరసరఫరాల కార్పొరేషన్ మేనేజర్ శివరామప్రసాద్ డివిజన్‌ల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. సిబ్బందికి సాంకేతిక శిక్షణ ఇస్తున్నారు.348 కొనుగోలు కేంద్రాలు సిద్ధంజిల్లాలో 348 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయనున్నారు. సహకార సంఘాలు పర్యవేక్షించ నున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలోనే తాడేపల్లిగూడెంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే తాడేపల్లిగూడెం రూరల్ మండలంలో రబీ ధాన్యం అందుబాటులోకి వచ్చాయి. తూర్పుగోదావరి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. డెల్టా ప్రాంతంలో ఏప్రిల్ మూడో వారానికి వరికోతలు పూర్తి కానున్నాయి. అదేనెలలో కొనుగోళ్లు పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించింది. రైతులు తమకు నచ్చిన మిల్లుకు ధాన్యం విక్రయించుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. ఫలితంగా రైతు కష్టాలు తొలగిపోయాయి. ముందుగానే మిల్లర్ వద్దకు వెళ్లి సంచులను తెచ్చుకుంటున్నారు. ఒబ్బిడి అయిన వెంటనే మిల్లుకు తరలిస్తున్నారు. అక్కడ సమోదైన తక్షణమే రైతు ఖాతాల్లో సొమ్ములు జమ అయిపోతున్నాయి. గత ప్రభుత్వంలో తూకం వేసిన తర్వాత ఏ మిల్లుకు కేటాయిస్తారో తెలిసేది. ఒకవైపు సంచుల ఇబ్బంది, మరోవైపు మిల్లు కేటాయింపులో స్పష్టత లేకపోవడం వంటి కారణాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు.నిబంధనలు సడలించిన ప్రభుత్వంవైసీపీ పాలనలో ఒక మండలంలో ఉత్పత్తి అయ్యే ధాన్యం మరో మండలంలోని మిల్లుకు తరలించేవారు. వైసీపీ నేతల సిఫారసు ఉన్న మిల్లులకు అధికంగా ధాన్యం తరలిపోయా యన్న విమర్శలు వెల్లువెత్తాయి. రైతులకు సకాలంలో సొమ్ములు జమయ్యేవి కావు. రైతుపై ఆధారపడ్డ వ్యాపారాలన్నీ కుదేలయ్యా యి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిబంధనలను సడలించింది. మిల్లును రైతే ఎంపిక చేసుకుంటున్నారు. సొమ్ములు సక్ర మంగా జమ అయిపోతున్నాయి. తాజాగా రబీలోనూ సొమ్ములు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు.

# వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

◆ వ్యతిరేకించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**ఒంగోలు, మార్చి 31 (నవభూమి)** చంద్రబాబునాయుడు గారు ముస్లింలకు అండగా ఉంటానని చెప్పిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రంజాన్ ఈద్ నమాజ్ అనంతరం ముస్లింలు చేతులకు నల్ల రిబ్బన్ కట్టుకుని స్థానిక మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిం చినారు. గత పార్లమెంటులో వక్ఫ్ చట్ట సవరణ జాయింట్ పార్లమెంటరీ కమిటీ ని నియమిస్తూ సవరణలపై అభ్యంతరాలు అభిప్రాయాలు సేకరించి ప్రజాస్వామ్యబద్ధంగా పార్లమెంటుకు ప్రజల, ప్రజా సంఘాల అభిప్రాయాలను సమర్పించవలసిన జెపిసి ఏకపక్ష ధోరణితో ప్రజల అభిప్రాయాలను, ప్రతిపక్ష పార్టీల అభిప్రాయాలను, అభిప్రాయాలను పక్కనపెట్టి తమ ఏకపక్ష విధానాల తో వక్ఫ్ చట్ట సవరణ ప్రతిపాదనలు పంపడం, కేంద్ర ప్రభుత్వం అనుకున్నదే అమలు జరుపుకునేలా చేసుకున్నదని దీనికి, రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని గతంలో అనేక సందర్భాలలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ముస్లిం సమాజానికి తానెప్పుడూ అండగా ఉంటానని వాగ్దానం చేసి ఉన్నారు.. ఇప్పుడు ముస్లిం సమాజానికి మీ అండ అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల పక్షాన ఆలోచించి వక్ఫ్ సవరణ బిల్లు ను వ్యతిరేకించాలి పార్లమెంట్ రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం బిల్లు ను వ్యతిరేకిస్తే మీరు దేశంలో ఉన్న ముస్లింలందరికీ గొప్ప మేలు చేసిన వారవుతారని కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుగారికి మొత్తం ముస్లిం సమాజం తరపున అభ్యర్థిస్తున్నామని ముస్లిం ప్రజాసంఘాల నాయకులు చెప్పారు. వక్ఫ్ కౌన్సిల్ బోర్డులో ముస్లిం యే తరులను సభ్యులుగా చేర్చడం ,వక్ఫ్ ఆస్తుల ను సర్వే కమిషన్ కు బదులుగా, కలెక్టర్ సర్వే చేసేందుకు వీలు కల్పించడం. వక్ఫ్ ట్రిబునల్ నిర్ణయాలను హైకోర్టులో సవాలు చేసేందుకు అనుమతించడం వంటి కీలక మార్పులను బిల్లులో ప్రవేశపెట్టారు. వక్ఫ్ ఆస్తులను ఉపయోగిస్తున్న వారి విషయంలో జోక్యం చేసుకోకూడదు అని అనడం అంటే ఆక్రమణదారులను రక్షణ కల్పించడమే తప్ప మరొకటి కాదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. వక్ఫ్ భూములు, ఆస్తులు ఏ సామాజిక వర్గం కోసమైతే ఇవ్వబడ్డాయో, ఆ సామాజిక వర్గానికి తీరని నష్టం చేయడమే అని ఆవేదన వ్యక్తం చేశారు, జెయింట్ పార్లమెంటరీ కమిటీ లో గల సభ్యుల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకోకుండా ఎన్ డి ఏ కూటమి సభ్యుల ప్రతిపాదనలు ఆమోదించడం, ద్వారా రాజ్యాంగాన్ని ,ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను ఉద్దేశపూర్వకంగానే, ఉల్లంఘించారని సీనియర్ ముస్లీమ్ నాయకులు సయ్యద్ సర్దార్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టసవరణ కావడం ద్వారా ముస్లిం మైనార్టీల ,ఆ సామాజిక తరగతుల విద్య, ఉపాధి ,ఉద్యోగ ,ధార్మిక కార్యక్రమాలను, వారి అభివృద్ధిని అడ్డుకోవడమే అని అన్నారు. రాజ్యాంగ సవరణల ద్వారా, నియంతృత్వ పాలన శాశ్వతపరచుకోవాలని తపన తప్ప దేశ ప్రజలకు శ్రేయస్కరమైన పాలన అందించాలని ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని వారన్నారు. దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను స్వేచ్ఛను హాని కలిగించే చట్టాల వల్ల రాజ్యాంగ మూల స్వభావమే మార్పుకు గురవుతుందని. రాజ్యాంగాన్ని దేశ ప్రజల హక్కులను ప్రజలే ఐక్యంగా ఉద్యమించి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ముస్లిం హక్కులను కాపాడుకోవాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు,ధార్మిక నాయకులు నాయకులు పఠాన్ కరిముల్లా ఖాన్, అడ్వకేట్ షేక్ కరిముల్లా, షేక్ మహమ్మద్ రఫీ, %జం% జిలాని,షేక్ గౌస్ బాషా, పఠాన్ హసన్ ఖాన్, షేక్ అబుల్ రవూఫ్. షేక్ రహమాన్.తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతులు లేక.. శిథిలావస్థ



**బొబ్బిలి-నవభూమి** :బొబ్బిలి మండలంలోని గోపాలరాయుడిపేట దాటిన తర్వాత బొడ్డవలస వద్ద వెంగళరాయసాగర్ కాలువపై దశాబ్దాల కిందట నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. ప్రధానంగా ప్రభుత్వాలు మారుతున్నా నిర్వహణ, మరమ్మతులకు నోచు కోవడంతో వంతెన ప్రమాదకరంగా మారింది. వంతెనకు ఇరువైపులా ఉన్న గోడలు బీటలు వారడంతోపాటు రెయిలింగ్ పూర్తిగా దెబ్బతింది. గోడలు పటుత్వం లేకపోవడంతో పెచ్చులు రాలిపోతున్నాయని పలువు రు వాపోతున్నారు. అలాగే వంతెన కింది భాగంలో శ్లాబు ఊడిపడిపో తోంది. గజాలు తుప్పుపట్టడంతోపాటు బయటకు కనిపిస్తున్నాయి. దీంతో వంతెన మీదుగా భారీ వాహనాలు వెళ్లే సమయంలో ఎటువంటి ప్రమా దాలు జరుగుతాయోనన్న భయాందోళన స్థానికుల్లో నెలకొంది. బొబ్బిలి, మక్కువ మండలాల్లోని బొడ్డవలస, వెలగవలస తదితర సుమారు 20 గ్రామాల ప్రజల ఈ వంతెన మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. అంతే కాకుండా పంట పొలాల నుంచి తమ ఉత్పత్తులను ఇళ్లకు ఇక్కడి నుంచే చేరుస్తుంటారు. ఈ మార్గంలో రోజుకు 500 వరకు వాహనాలు వచ్చిపో తున్నాయి. వెంగళరాయసాగర్ జలాశయం నుంచి బొబ్బిలి, మక్కువ మండలాల్లోని వేలాది ఎకరాలకు ఈ మార్గం గుండానే సాగునీరందు తోంది. దీంతో ఖరీఫ్, రబీ సీజన్లలో ఏటా జలవనరులశాఖ అధికారులు కాలువల పరిశీలనకు ఈ వంతెన మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. తొలి రోజుల్లో వెంగళరాయసాగర్ ఆయకట్టుకు సక్రమంగా నీరందించేం దుకు వీలుగా కాలువను పరిశీలించేందుకు అప్పట్లో నీటిపారుదల శాఖ అధికారులు ఇక్కడ వంతెన నిర్మించారు.తర్వాత కాలంలో పలు గ్రామాల ప్రజలకు వారధిగా మారింది. అయితే దశాబ్దాలు గడుస్తున్నా కనీస మర మ్మతులకు అధికారులు దృష్టి సారించడంలేదని పలువురు ఆరోపిస్తున్నా రు.కాగా వంతెనకు సంబంధించి ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరు కాగానే పనులు చేస్తామని నీటిపారుదలశాఖ బొబ్బిలి సర్కిల్ ఏఈ సుధీర్ తెలిపారు.


## 'పీఎంఈజీపీ'ని వినియోగించుకోండి



**విజయనగరం-నవభూమి** :పీఎంఈజీపీ యూనిట్లను విని యోగించుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. ఆదివారం విజయనగరం లోని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో గంట్యాడ మండలానికి చెందిన నాలుగు పీఎంఈజీపీ యూనిట్లను ప్రారంభించారు.లబ్ధిదారులకు ఆటోయూ నిట్ తాళాలు అందజేశారు. ఈసందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న ప?థకాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, పొందిన యూనిట్లను లాభదాయకంగా నిర్వహించి కుటుంబ ఆర్థికస్థితిని మెరుగుపరుచుకోవాలని కోరారు.ఈప??థకం కింద 35 శాతం మార్జిన్ మనీ మంజూరు చేయనున్నట్లు తెలిపారు. బ్యాంకు రుణాల రీపేమెంట్‌ను నిబంధనల ప్రకారం నిర్వహించాలని లబ్ధిదారులను కోరారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కళ్యాణ చక్రవర్తి, సెర్ప్‌డీపీఎం హరేరామ్, ఏపీఎం సులోచనాదేవి, టీడీపీనాయకులు కొండప ల్లి కొండబాబు,కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ అర్జున్, గంట్యాడ టీడీపీ మండలా ధ్యక్షుడు కొండపల్లి భాస్కరనాయుడు, విజయ్‌కుమార్, శాస్త్రి, రమేష్ పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ స్కేటింగ్ పోటీల్లో భారతదేశం తరపున పాల్గొన్న ఎం జెస్సిరాజ్





**దెందులూరు మార్చి 31 నవభూమి** తైవాన్ దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ స్కేటింగ్ పోటీల్లో భారతదేశం తరుపున పాల్గొన్న ఏలూరు జిల్లా దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామానికి చెందినకు ఎం జెస్సిరాజ్ రెండు గోల్డ్ మెడల్స్ ఒక సిల్వర్ మెడల్ ఒక బ్రాంజ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా మన భారతదేశంలోని కాకుండా ఇతర దేశాల్లో కూడా స్కేటర్ క్రీడా పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన జెస్సిరాజ్ ను ఇతర దేశ ప్రముఖుల సైతం ప్రశంసలు వర్షం కురిపించారు.

## తెర వెనుక ఏం జరిగింది?

**నరసాపురం-నవభూమి** మార్కెట్ పాట ద్వారా పురపాలకానికి వచ్చే ఆదాయానికి ఈ ఏడాది భారీగా గండిపడింది. మునిసిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఆశీలు పాట ద్వారా రూ.30,06,000 లక్షలు ఆదాయం వచ్చింది. గత ఏడాది రూ.82 లక్షలకు పాట వెళ్లింది. ఈ మేరకు గత ఏడాదితో పోలిస్తే దాదాపు రూ.52 లక్షలు తగ్గింది. పాటదారులు రింగ్‌గా ఏర్పడి టెండర్లు వేశారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కమిషనర్ అంజయ్య పర్యవేక్షణలో చాంబర్‌లో జరిగిన పాటలో మొత్తం నలుగురు పాటదారులు పాల్గొన్నారు. ప్రారంభ? ధర రూ.72 లక్షలుగా నిర్ణయించారు. ఇప్పటికే మూడుసార్లు వాయిదా పడింది. ఈసారి సీక్రెట్, బహిరంగ పద్ధతిలో పాట నిర్వహించారు.